'శక్తి' యాప్‌పై విస్తృత అవగాహన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఎస్‌పి మణికంఠ చందోలు ఆదేశాల మేరకు 'శక్తి' టీం నోడల్ అధికారి, అడిషనల్ ఎస్‌పి ఆపరేషన్స్, ఇన్‌ఛార్జి అడ్మిన్ ఆర్ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో శుక్రవారం సీతన్స్ ఇంజనీరింగ్ కాలేజ్, సావిత్రమ్మ డిగ్రీ కళాశాలలో మహిళా డిఎస్‌పి విజయశేఖర్ విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన 'శక్తి' యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగ పడుతుందని వివరించారు. అత్యవసర సమయంలో ఒకే (ఎస్‌వోఎస్) బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళ లకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగ పడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థిత ల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుం బ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి మాట్లాడుతూ 'ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం చాలా అవసరం.. అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుంది.. మన భద్రత మన చేతుల్లోనే ఉంది' అన్నారు. అనంతరం విద్యార్థినులు అందరూ శక్తి యాప్‌ను వారి ఫోన్ల లో ఇన్‌స్టాల్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ నాగ సౌజన్య, కళాశాల, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దారులు మారేనా.. దశ తిరిగేనా?

రహదారుల మరమ్మతులు.. నూతన రహదారులు ఏర్పాటు చేయడం వంటి విషయాల్లో గత ప్రభుత్వం అడుగుజాడల్లోనే ప్రస్తుత కూటమి ప్రభుత్వం పయనిస్తోందని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు. చిన్న గుంతలను తలపించే రహదారులు పెద్ద గోతులుగా మారాయి. కొన్ని రహదారులలో అయితే.. అడుగు తీసి అడుగు వెయలేని దుస్థితి నెలకొంది. సంవత్సరాల తరబడి ప్రజలు రహదారులతో నానా ఇబ్బందులు పడుతున్నా అటు అధికారులు, ఇటు పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

• అస్తవ్యస్తంగా రహదారులు • అవస్థల్లో ప్రజలు

ప్రజాశక్తి- పూతలపట్టు: పూతలపట్టు మండల పరిధిలో 252 గ్రామాలు ఉన్నాయి. 30 వేలకు పైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. గ్రామీణ ప్రజలు ప్రతి పనికీ పూతలపట్టు మండల కేంద్రానికి రావాల్సి వుంది. రైతులు తాము పండించిన కూరగాయలను జిల్లా కేంద్రానికి తరలించడానికి.. గ్రామీణ ప్రాంతాల్లో పంటను అమ్ముకోవడానికి.. పంట పొలాలకు వెళ్లడానికి కాని రహదారుల అవసరం ఎంతో వుంది. ప్రమాదకరమైన రహదారులతో అన్ని వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కొన్ని గ్రామాల ప్రజలు రహదారులకు భయపడి చీకటి పడక ముందే గ్రామాలకు చేరుకోవాల్సి వస్తోంది. నిత్యం ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఏకంగా ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని గ్రామీణ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇది రహదారేనా..?

ఈ చిత్రంలో కనిపిస్తున్న రహదారి సాక్షాత్తు మండల కేంద్రంలోని బజారు వీధి.. నిత్యం వాహనాల రాక పోకలతో రద్దీగా ఉన్న ఈ రహదారిలో అడుగడు గుకూ ఓ గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ చిత్రంలో రహదారి గుంతలు బావిని తలపిస్తోంది. తహశీల్దారు కార్యాలయానికి వెళ్లే మార్గంలోనే వుంది. ఇక్కడ మలుపు కూడా ఉండడంతో మరిన్ని ప్రమా దాలు సంభవిస్తున్నాయి. మహిళలైతే స్కూటీ, ద్విచక్ర వాహ నాలపై ప్రయణిస్తూ ప్రమా దాల బారిన పడుతున్నారు.

దుస్థితిలో వున్న పూతలపట్టు మండల కేంద్రంలోని బజారు వీధి రోడ్డు

ఈ చిత్రం చూశారా..?

ఎల్లంపల్లి గ్రామం దగ్గర చిత్రమిది. పూతలపట్టు మండల కేంద్రం నుంచి పెనుమూరు మండల కేంద్రానికి వెళ్లే రహదారి కావడంతో వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. రాత్రి వేళల్లో ఇక్కడ అధిక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సుదీర్ఘమైన రహదారి కావడంతో వాహన చోదకులు అతి వేగంతో వచ్చి ప్రమాదాలకు గురవుతున్నారు.

కంకరతేలి గోతులను తలపిస్తున్న ఎల్లంపల్లి గ్రామ రోడ్డు

మిట్టపాలెం వద్ద రోడ్డు దుస్థితి ఇదీ..!

మిట్టపాళెం వద్ద గతంలో ఇక్కడ తారు రోడ్డు ఉండేదట అని చెప్పుకునే విధంగా పూర్తిగా తారు కనుమరుగైంది. మట్టితో ఏర్పడిన ఈ రహదారి గుంతలమయంతో వర్షాలు పడితే బురదమయమై వాహన చోదకులను, పాదచారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది..

మిట్టపాళెం వద్ద గుంతలమయమైన రోడ్డు

ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు.. కనీస వేతనాలు అమలు చేయాలి

సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రతతో పాటు పిఎఫ్ , జీవిత బీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు డిమాండు చేశారు. బంగారుపాళెం మార్కెట్ యార్డులో ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై జిల్లా విస్తృత సమావేశం ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు, యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, యూనియన్ ప్రధాన కార్యదర్శి పి భారతి, కోశాధికారి హనుమంతు, ఏపీ రైతు సంఘం చిత్తూరు జిల్లా కార్యదర్శి శంకరన్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల నియమనిబంధనల ప్రకారం సెలవులు ఇవ్వాలని, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కలిగించాలని, ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని కూలీలు గా కాకుండా ఉద్యోగులుగా పరిగణించాలని, క్షేత్ర స్థాయి ఉద్యోగులకు కనీసం 26 వేల రూపాయలు జీతాలుగా నిర్ణయించాలన్నారు. నెలనెలా జీతాలు తప్పనిసరిగా ఇవ్వాలని, సభలకు , సమావేశాలకు, శిక్షణ కార్యక్రమాలకు, అవగాహ న సదస్సులకు, ఇతర సమావేశాలకు వెళ్లే వారికి టిఎ, డిఎలు ఇతర అలవెన్సులు అందించా లన్నారు. గతం లో చేసిన ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ బకాయిలు తప్పని సరిగా వెంటనే చెల్లించాలని కోరారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, సీఎంల కార్యక్రమా లకు ప్రభుత్వమే తీసుకు వెళ్లాలి. మహిళా సిబ్బందికి, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రసూతి సెలవులు, ప్రభుత్వ ఉద్యోగు లతో సమానంగా సెలవు లు ఇవ్వాలని డిమాండు చేశారు. పని చేసినన్ని రోజు లకు గౌరవ వేతనం, జీతాలు చెల్లించాలని డిమాండు చేశారు. వారిని ఉద్యోగులుగా పరిగణిం చాలని, మోడల్ వేయడానికి, పిఎండిఎస్, కిచెన్ గార్డెన్ కిట్స్ తయారు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలలో వ్యవసాయ రుణాలు అందించ డంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ప్రాధా న్యత ఇవ్వాలని కోరారు. పని ఒత్తిడి, శ్రమ దోపిడీ నుండి రక్షణ కల్పించాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడానికి, ఎన్‌పిఎం సెంటర్లు ఏర్పాటు చేయ డానికి వారికి ప్రత్యేక నిధులు కేటా యించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ విధానా లను ప్రజలకు చేరువ చేయ డంలో అన్ని శాఖల సహకారం అందించేలా చర్యలు తీసు కోవాలని, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్ము కోవడానికి, రైతు బజారులో, ప్రభుత్వ కార్యాలయాల్లో, వ్యవసాయ ప్రదర్శనలో, వారపు సంతల్లో ప్రభుత్వమే చర్యలు తీసుకుని అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

మాట్లాడుతున్న సిఐటియు యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు

మహిళల ఆర్థిక అభ్యున్నతికే డ్వాక్రా

మూడవ రోజు పర్యటనలో నారా భువనేశ్వరి

పట్టుపురుగుల పెంపకాన్ని పరిశీలిస్తున్న నారా భువనేశ్వరి

ప్రజాశక్తి -శాంతిపురం: ప్రజాసేవకే తమ కుటుంబం అంకిత మైందని నారా భువనే శ్వరి అన్నారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. గత పాలకులు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. 3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం నక్కలపల్లి, రామకుప్పం మండలం కొంగనపల్లిలో భువనేశ్వరి పర్యటించారు. నక్కలపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలోని రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మల్బరీ తోటలను ఆమె పరిశీలించారు. ఆ తర్వాత పట్టు పరిశ్రమలను సందర్శించారు. పట్టు పురుగుల నుంచి దారం తయారీ విధానంపై అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు.

పట్టు మహిళా రైతులతో భేటీ

నక్కలపల్లిలో పట్టు మహిళా రైతులతో భువనేశ్వరి సమావేశమయ్యారు. మహిళలు భయాన్ని వదిలి ధైర్యంగా దేనినైనా సాధించవచ్చన్నారు. ఈ సందర్భంగా మహిళా పట్టు రైతులతో భేటీ అయ్యారు.

ఎలీప్ ద్వారా మహిళలకు శిక్షణ ఇవ్వాలి

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సీఎం చంద్రబాబు 32 ఏళ్ల క్రితం ఎలీప్ ను స్థాపించారని దీని ద్వారా ఎంతోమంది మహిళలు పారిశ్రామిక వేత్తలుగా తయారన్నారు. ఇదే ఎలీప్ ను ఇప్పుడు కుప్పంలో ఏర్పాటు చేశామని, ఎలీప్ ద్వారా నాణ్యమైన శిక్షణ పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంఓఇంచారు. బ్యాంకు రుణాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, పేదరికం లేని సమాజం లక్ష్యం. పేదలందరికి సొంతిళ్లు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్య

రెవెన్యూ, పోలీసు అధికారుల హెచ్చరిక

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ, పోలీసు అధికారు లు హెచ్చరిం చారు. మండల కేంద్రమైన బైరెడ్డిపల్లి ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణ తొలగింపుకు రెవెన్యూ, పోలీస్ అధికారులు సర్వే నిర్వహించారు. ఆక్రమణదారులకు ముందస్తు సమాచారం జారీ చేసి త్వరలో తొలగింపు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

బీసిల అభివృద్ధే 'కూటమి' ధ్యేయం

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: బీసిల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ అన్నారు. చిత్తూరులో మహాత్మా జ్యోతిరావు పూలే బిసి భవన్‌లో రూ.53 లక్షలతో నిర్మించిన అదనపు గదులను మంత్రి ప్రారంభిం చారు. శుక్రవారం చిత్తూరులో మహాత్మా జ్యోతి రావు పూలే బిసి భవన్ లో రూ.53 లక్షలతో నిర్మించిన అదనపు వసతి గృహాలను ఆయన కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహావిష్కరణ చేసి విభిన్న ప్రతిభావంతులైన బాల బాలికలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సహాయక ఉపకరణాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో బిసి ల సంక్షేమానికి మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి సేవలను నిరంతరం స్మరించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు బిసి లు తమ వంతు పాత్ర పోషించారని, వారికి ప్రభుత్వం ఎల్లపుడూ రుణపడి ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. చిత్తూరు డిపోకు 31 నూతన ఆర్టీసీ బస్సులను మంజూరు చేశామన్నారు. చిత్తూరు జిల్లా చెన్నై, బెంగళూరు పట్టణాలకు దగ్గరగా ఉండడం, ఎక్స్ ప్రెస్ వే , నేషనల్ హైవే లు అనుసంధానం కావడంతో పలు పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఉందని, యువతకు ఉపాధి కల్పనకు కషి చేస్తామన్నారు. కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే చొరవతో స్వచ్ఛంద సంస్థలు నోడల్ ఏజెన్సీల ద్వారా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలో దాదాపు 301 మంది విభిన్న ప్రతిభా వంతులైన బాల బాలికలకు ట్రైసైకిల్ లు, హియరింగ్ ఎయిడ్ లు, మొదలగు సహాయక ఉపకరణాల పంపిణీ చేపట్టామన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ అన్ని హంగులతో మహాత్మా జ్యోతి రావు పూలే బిసి భవన్ ను నిర్మించుకున్నామని, ఈ భవనంలో భవిష్యత్తులో పలు కార్యక్రమాలు చేపడతామన్నారు. బిసిల అభ్యున్నతికి అవసరమైన పలు సమావేశాలు, పోటీ పరీక్షల నిర్వహణకు అవసరమైన శిక్షణా తరగతులు, సామాజిక కార్యక్రమాలు నిర్వహణకు బిసి భవన్ ను ఉపయోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, ఉప మేయర్ రాజేష్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకట రమణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ భాష, ఈడి బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నాయకులు చల్లా బాబు, ఏ ఎస్ మనోహర్, గాంధీ, అట్లూరి శ్రీనివాసులు, చంద్ర ప్రకాష్, కార్పొరేటర్లు సుజని, అశోక్, ఇందు కురబ కార్పోరేషన్ డైరెక్టర్ రమణ, బీసీ నాయకులు సిఏంటి త్యాగరాజన్, షణ్ముగం, సతీష్, శ్రీనివాసులు, పూసల రవి, రాణి, శరత్ చంద్ర, అద్దంకి రమణ, విజయ కుమార్, నాగరాజు గౌడ్, ధరణి ప్రకాష్, వెంకటేష్ యాదవ్, గోపాల్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభా వంతులకు ఉపకరణాలు పంపిణీ చేస్తున్న మంత్రి

ముస్లింల శాంతియుత నిరసన

ప్రజాశక్తి -రొంపిచర్ల: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి, వెంటనే సవరణ బిల్లును రద్దు చేయాలని కోరుతూ రొంపిచర్ల మండలంలోని చిన్న మసీదులో ముస్లిం మైనార్టీ సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు.

రొంపిచర్ల: వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు కు వ్యతిరేకంగా పులిచెర్ల మండలం కల్లూరు లో ముస్లింలు శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ అనంతరం శాంతియుత నిరసన చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన చట్ట సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని ముస్లిం మతపెద్దలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీల మత పెద్దలు ఏజాస్ మహమ్మద్, మస్తాన్ వలి, సలీం, షౌకత్, అలీమ్ భాష, సాజిద్ పాల్గొన్నారు.

నిరస వ్యక్తం చేస్తున్న ముస్లిం సోదరులు

'స్వామిత్వ' పై అవగాహన పెంచాలి: డీపీఓ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: స్వామిత్వ సర్వే పై అవగాహన కల్పించాలని డీపీ ఓ సుధాకర రావు, ఎంపిడిఓ ఎం, హరిప్రసాద్ రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం గంగాధర నెల్లూరు మండల పరిధిలోని పాత వెంకటాపురం, గరిగలపల్లి గ్రామాన్ని వారు సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వే భారత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని భూములను సర్వే చేసి ఆస్తి హక్కులను ధ్రువీకరించడానికి చేపట్టిన ఒక పథకం అని పేర్కొన్నారు. ఈ సర్వే వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని భూమి హక్కులకు సంబంధించి స్పష్టమైన రికార్డులు రూపొందిస్తారని ఈ కారణంగా భూ వివాదాలు తగ్గుతాయన్నారు. ఆస్తి హక్కులు ధ్రువీకరించడం వల్ల గ్రామస్తులు బ్యాంకుల నుండి అవకాశం ఉంటుందని ఆస్తుల విలువ కూడా పెరుగుతుందని తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రణాళికకు ఈ సర్వే ఉపయోగపడుతుందని, ఆస్తి పన్నుల వసూలు సులభతరం అవుతుం దన్నారు. గ్రామస్తులు సర్వే సిబ్బందికి సహకరించి సరైన సమాచారం అందించాలన్నారు. ఎక్కడైనా భూ వివాదాలు తలెత్తితే ఈ రికార్డులు ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి, రీ సర్వే డిటి ఏకాంబరం, పంచాయతీ సెక్రెటరీలు కుమార్, మహేష్, రమ్య, వీఆర్వో కందస్వామి , సర్వేర్లు గుణ, మధు పలువురు సచివాలయ పాల్గొన్నారు.

సర్వే నిర్వహిస్తున్న అధికారులు

ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు పట్టుబడ్డ విద్యార్థి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: శుక్రవారం నిర్వహించిన పదో తరగతి బయోలాజికల్ సైన్సు పరీక్షలో వికోట మండలం వికోట ఏ పరీక్షా కేంద్రంలో కాపీయింగ్‌కు పాల్పడుతున్న విద్యార్థి ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు పట్టుబడ్డాడు. మాల్‌ప్రాక్టీస్‌పై కేసు నమోదు చేశారు. మిగిలిన 117 పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షలు నిర్వహించిన్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 248 మంది విద్యార్థులు బయాలాజికల్ సైన్సు పరీక్షకు గైర్హాజరైనట్లు తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ 19 పరీక్షా కేంద్రాలు, సిట్టింగ్ స్క్వాడ్ 47 పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

మాతా మరణాలపై సమీక్షిస్తున్న జిల్లా టాస్క్‌ఫోర్సు కమిటీ అధికారి

గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: గర్భిణులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మాతా మరణాల టాస్క్ ఫోర్స్ కమిటీ నోడల్ అధికారి డాక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం మాతా మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ సమయంలో, కాన్పు సమయంలో, బాలింత సమయంలో మరణించే గర్భిణులు మాతా మరణాల కిందకు వస్తుందని, ఈ నెలలో ఇక మాత మరణం , వికోటలో ఓ గర్భిణీ, 5వ కాన్పు నిమిత్తమై గర్భం దాల్చిందని, ఈమె హైరిస్క్ గర్భిణి అని, కాన్పుకు రెండు నెలల ముందే బిపి ఎక్కువై గుండె నొప్పి రావడంతో 108 ద్వారా ఆసుపత్రికి వెళుతుండగా దారిలో చనిపోయిందన్నారు. ఇలాంటి కేసులను గర్భం దాల్చినప్పటి నుంచి అనేక జాగ్రత్తలు తీసుకుంటేనే మరణాలు లేకుండా చూడొచ్చన్నారు. ఆ దిశగా యాక్షన్ ప్లాన్ వేసుకొని సేవలు అందించాలని టాస్క్ ఫోర్స్ కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఉషశ్రీ ,డాక్టర్ లత, డాక్టర్ రమ్య, డాక్టర్ అనూష, డాక్టర్ అనిల్ కుమార్, లైన్ డిపార్ట్మంట్ అధికారులు, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతన్న ఫ్యాప్టో ఛైర్మన్ మణిగండన్

ఫ్యాప్టో ఛైర్మన్‌కు యూటీఎఫ్ అభినందన

ప్రజాశక్తి- విజయపురం: ఫ్యాప్టో నూతన ఛైర్మన్‌గా ఎన్నికైన మణిగండన్ (యూటీఎఫ్)ను మండల, నియోజకవర్గ స్థాయి యూటీఎఫ్ నాయకులు శు క్రవారం పూలమాల, శాలువాతో విజయపురం, నగరిలో అభినందించారు. ఈయన విజయపురం మండలం పన్నూరు -2లో సెంకడరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. మారు మూల మండలం నుండి ఫ్యాప్టో ఛైర్మన్‌గా నియమితులు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మణిగండన్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నామని, ప్రభుత్వం జీవో నెంబరు 117ను రద్దు చేయాలని, సీపీఎస్, జీపీఎస్‌లను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని పోరాటం చేస్తున్నామన్నారు. వేతన సవరణ చేపట్టాలని, పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని, మోడల్ ప్రైమరీ పేరుతో బల వంతంగా మ్యాపింగ్ చేస్తూ పేద విద్యార్థులకు ప్రాథమిక విద్యను దూరం చేస్తున్నారని, ఈ విషయమై ప్రభుత్వానికి నోటీసు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీనావతి, రాష్ట్ర కౌన్సిలర్ మునిరత్నం, ఆడిట్ కమిటీ సభ్యులు వంశీకృష్ణా, వెంకటేష్, రవీంద్రబాబు, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ బాలాజీ, యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, రూబన్, జనార్ధన్, కుప్పరాజు, సురేష్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే మురుగు నీరు

పాదచారులకు, వాహన చోదకులకు ఇబ్బంది

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల నుండి మండల తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే మార్గమధ్యంలో బోయకొండ గంగమ్మ ఆలయ సమీపంలో మురుగునీటి కాలువ నీరు ప్రవహిస్తోంది. ఈ కారణంగా వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగు కాలువలో చెత్తా చెదారం చేరి మురుగునీరు సక్రమంగా ముందు కు వెళ్లకుండా రోడ్డుపై ప్రవహిస్తోంది. బస్టాండు తదితర ప్రాంతాల నుండి వచ్చే మురుగునీరు వారపు సంత పెట్రోలు బంకు ఎదురుగా ఉన్న మురుగునీటి కాలువలలో ప్రవహించి సమీపంలోని వంకలో కలిసే విధంగా ఏర్పాటు చేశారు. అయితే మురుగునీటి కాలువ చెత్తాచెదారంతో పూర్తిగా నిండిపోయి నీరు సజావుగా వెళ్లేందుకు అవకాశం లేక మురుగునీటి కాలువ పొంగి రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో రోడ్డుపై మురుగునీరు నిలువ ఉండి వాహనాలు వెళ్లినప్పుడు అటుగా వచ్చే పాదచారులపై మురుగునీరు పడుతోంది. ముఖ్యంగా ఉదయం పూట ఎక్కువగా నీరు రోడ్డుపై ప్రవహిస్తూ రాకపోకలకు సమస్యగా మారుతోంది. నిత్యం అధికారులు ప్రజాప్రతినిధులు ఇటువైపు వెళ్తూ వస్తూ ఉంటారు.. అయినా ఎవరూ పట్టించుకోకపోవడంతో సమస్యగానే మిగిలింది. పంచాయతీ వారు సమస్యను పరిశీలించి పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపైనే ప్రవహిస్తున్న మురుగునీరు

చట్టాలపై అవగాహన ఉండాలి: జడ్జి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఫస్ట్ ఎడియం జడ్జి మాధవి అన్నారు. మండలంలోని కరిడి వారి పల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాధవి మాట్లాడుతూ మహిళలు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై పోక్సో చట్టం పై కేసు నమోదు అవుతుందని చట్టానికి ఎవరూ అతీతులు కాదని తప్పు చేసేవారు కూడా భయపడే విధంగా చట్టాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ ప్రసాద్, పలువురు మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

టీబీ పరీక్షలు చేసుకోవాలి

ప్రధాన వైద్యులు శిరీష

టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: టీబీ పరీక్షలు చేసుకోవాలని ప్రధాన వైద్యులు శిరీష పేర్కొన్నారు. మండల కేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పరీక్ష పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ వ్యాధి బారిన పడిన వారు వ్యాధి బాధం చకముందే తగిన పరీక్ష చేసుకోవాలని, వ్యాధిని ముందే గుర్తించేందుకు ఛస్ట్ పరీక్ష ఉపయోగ పడుతుందన్నారు. అప్పటి నుండే తగిన మందులు వాడితే వ్యాధి ప్రబలకుండా ఉంటుందన్నారు. అనంతరం పలువురికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శివకుమార్, ప్రకాష్, ఎలిటి భువన, పవిత్ర, ఐసీటీసీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నవోదయకు గ్రామీణ ప్రాంత విద్యార్థి

నవోదయకు ఎంపికైన నాగార్జున

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: నవోదయకు గ్రామీణ విద్యార్థి ఎంపికయ్యాడని కోదల మడుగు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొదల మడుగు లో ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న నాగార్జున గత నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి నవోదయ పాఠశాలకు ఎంపిక య్యాడని విద్యార్థికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు సహకరించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమీన్ హుస్సేన్ తండ్రి వెంకటేష్ పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ



రోజాను సన్మానిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి- విజయపురం: మండలంలో మాజీ మంత్రి రోజా పలువురిని శుక్రవారం పరామర్శిం చారు. మహా రాజపురంలో వైసీపీ నాయకుడు కార్తీక్ కుమార్తెను, విజయపురం హరిజనవాడ సర్పంచ్ జపమేరీ భర్త ప్రసన్నకుమారురణు వైసీపీ నాయకులు గుణశేఖర్‌ను పరామర్శించారు. కోసలనగరంలో నూతనంగా వైస్ ఎంపీపీగా ఎన్నికైన కన్నెమ్మను అభినందించారు. వైస్ ఎంపీపీ మాజీ మంత్రిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు శివరాజు, నాయకులు రామకృష్ణమరాజు, గోవర్ధననాయుడు, గుణశేఖర్‌రెడ్డి, చెంచు ప్రసాద్, బాబు, సతీష్ యాదవ్ పాల్గొన్నారు.

తాగునీటి పైపులైనుకు మరమ్మతులు

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ పరిధిలోని పలు తాగునీటి పైపులైన్ల లీకేజీ సమస్య పరిష్కారం కోసం వాటికి మరమ్మతులు చేసి బాగు చేసినట్టు పంచాయతీ కార్యదర్శి మేనక తెలిపారు. రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉన్న నీటిని ప్రజలందరికీ సరఫరా చేసేందుకు లీకేజీలను అరికడుతున్నామని ఇందులో భాగంగా పంచాయతీ పరిధిలో ఎక్కడైనా లీకేజీలు ఉంటే పరిశీలించి వాటిని బాగు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పైలేరియా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి -యాదమరి: పైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సుధారాణి శుక్రవారం అందించారు. యాదమరి మండలం లోని పెరమాల పల్లి గ్రామంలో పైలేరియాతో బాధపడుతున్న వేదాంబకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ సుధారాణి ప్రత్యేక అవసరాలకి అవసరమైన ఒక టబ్, టవల్, సోప్, ఆయిల్‌మెంటు కిట్ ను శుక్రవారం మధ్యాహ్నం వారి ఇంటి వద్ద అందించారు. పైలేరియా వ్యాధితో ఉండేవారికి ప్రతి సంవత్సరం ఇలాంటి కిట్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంఒ వేణుగోపాల్, జిల్లా ఎయిడ్స్ మరియు లెప్రసీ కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, యాద మరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, సబ్ యూనిట్ ఆఫీసర్ శివ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పాస్టర్ల ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: పాస్టర్ ప్రవీణ్ పగడాలను హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ఫాన్ చర్చ్ ఫాదర్ ప్రభు కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆల్ఫాన్ చర్చిలో ఫాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చ్ ఫాదర్ ప్రభు కుమార్ మాట్లాడుతూ క్రైస్తవుల పట్ల దాడులు చేస్తున్నారని పట్టించుకోవాల్సిన పాలకులు పట్టించుకోకుండా పోవడం వల్లే దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కిరణ్ ,జయ కుమార్ పలువురు క్రైస్తవులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం పొదలకుంటపల్లి పంచాయతీ పరిధిలోని పలువురు ముస్లిం కుటుంబాల వారికి రంజాన్ పండుగను పురస్కరించుకొని టిడిపి నాయకులు శుక్రవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆశిస్తూ పలువురు ముస్లిం కుటుంబాల వారికి పంచాయతీ టిడిపి నాయకులు బాబు రంజాన్ తోఫా సరుకులను పంపిణీ చేశారు.

ఇఫ్తార్ విందు

పలమనేరు: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొలమాసనపల్లి గ్రామంలోని మదీనా మసీదు లో ముస్లిం మైనారిటీ సోదరులు శుక్రవారం సాయంత్రం గ్రామ ప్రజలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు రూరల్ మండలం మైనారిటీ నాయకులు షరీఫ్, మాజీ జెడ్పీటీసీ వెంకటరత్నం, మాజీ సర్పంచ్లు సెల్వరాజు, హేమ సుందర్, మాజీ ఎంపీటీసీ మంజుల, పాలేగారు సెల్వ రాజు, ఆర్ సెల్వ రాజు, సాంబశివ పిల్లే, డీలర్ రెడ్డెప్ప, రంగారెడ్డి, జగదీష్, బషీర్, వెంకటేష్ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని జామియా మసీదు నూర్ ఈ మజీద్ మసీదులలో మండల టిడిపి అధ్యక్షులు బి కిషోర్ గౌడ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ విందులో భాగంగా జామియా మసీదు నుండి, నూర్ ఆ నీ ఈ మజీద్‌లో ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు సంబంధించిన ప్రహరీ గోడ నిర్మాణ నిర్మించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని షాదీ మహల్ కు కావలసిన సౌకర్యాలను అమర్చుతానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ్ బి అరుణ్ గౌడ్, భువనచంద్ర గౌడు, రాజేష్ , బి దాము, ఉమా శంకర్, విజయ్ కుమార్, మసీదు పెద్దలు ముత్వల్లి బషీర్ సాబ్ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి: సిపిఎం

ప్రజాశక్తి-పలమనేరు: స్మార్ట్ మీటర్లు, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు పలమనేరు మండలంలో విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని ప్రజలపై మోపుతున్న భారాలను వెంటనే రద్దు చేయాలని కోరారు. విద్యుత్ బిల్లులను తగ్గిస్తామని ప్రతిపక్షంలో వున్నప్పుడు హామీ ఇచ్చి ప్రస్తుతం విద్యుత్ ఛార్జీలు పెంచడం సరికాదన్నారు. వెంటనే విద్యుత్ భారాలు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

పంచాయతీ కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి -రొంపిచర్ల: పులిచెర్ల మండలంలో ని పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. సంఘ సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా జి నాగరాజు, సంఘం నూతన అధ్యక్షుడిగా ఎం నాగరాజు, సెక్రటరీగా రమేష్, కోశాధికారిగా కళ్యాణి, కార్యవర్గ సభ్యులుగా రమణయ్య, బాలాజీ, బాలకృష్ణ, శివ శంకర్ రెడ్డి, దినేష్, బాబు, రవిచంద్ర, సూర్య, సంతోష్, రేణుక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఇఫ్తార్ విందులో చల్లా రామచంద్ర రెడ్డి

ప్రజాశక్తి - రొంపిచర్ల : పుంగనూరు నియోజకవర్గం రొంపిచర్ల మండలం బొమ్మయ్య గారి పల్లె పంచాయతీ ఫజులు పేటలో ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందులో చల్లా రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందదాయకమన్నారు.

కేజీబీవీ పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాల కమ్మనపల్లి, కడపనత్తం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను రాష్ట్ర రిసోర్స్ పర్సన్ మల్లికార్జున జిల్లా రిసోర్స్ పర్సన్ విజయలక్ష్మి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థుల మధ్యాహ్నం భోజనం పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ స్వరూప, పాఠశాల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

వడ దెబ్బకు గురికావద్దు

\- డాక్టర్ అరుణ కుమార్

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : వడదెబ్బకు జాగ్రత్తగా వుంటూ రక్షించుకోవాలని మండల పరిధిలోని తీర్థం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అరుణ కుమార్ సూచించారు. వేసవి కాలాన్ని ఉద్దేశించి తమ సిబ్బందితో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీర్థం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ కుమార్ మాట్లాడుతూ ఈ వేసవికాలంలో ఎక్కువ ఎండలో తిరగకూడదని తలపై టోపీ, గొడుగు, తువ్వాలు వేసుకొని వెళ్లాలని, ద్రవాహారం నీళ్ల మజ్జిగ , ఓఆర్ఎస్ ,కొబ్బరి నీళ్ళు తీసుకోవాలని పేర్కొన్నారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తులు ధరించాలని, మసాలాలు ఉన్న ఆహారం తక్కువ తీసుకోవాలని, రాత్రి సమయంలో బయట నిద్రించేవారు దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటిలో మట్టి కుండలో ఉన్న నీరు తాగడం ఆరోగ్యానికి మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఈ కాంతమ్మ ఆశ వర్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాఠశాల కమిటీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

తహశీల్దారును సన్మానిస్తున్న టిడిపి ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు

తహశీల్దారుకు ఘన సన్మానం

ప్రజాశక్తి -వెదురుకుప్పం:

వెదురుకుప్పం తహశీల్దారు బాబుకు శుక్రవారం గంగాధర నియోజకవర్గం టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మరకాల కుప్పం సుధాకర్ ఘనంగా సన్మానించారు. వెదురుకుప్పం మండల మండల నూతన తహశీల్దారుగా బాబు వచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం వెదురుకుప్పం తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారును మర్యాదపూర్వకంగా కలుసుకొని దుశ్శాలుతో దేశం నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా గంగాధర్ నెల్లూరు టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మరకాల కుప్పం సుధాకర్ ఎమ్మార్వో తో పలు విషయాలపై చర్చించారు. మండలంలో రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల గురించి విపులంగా వివరించారు. వాటిని త్వరితగతిన పరిష్కరించి ఎమ్మెల్యే థామస్ కి మంచి పేరు తీసుకురావాలని ఆయన తహశీల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో మరకాల కుప్పం సుధాకర్ తో పాటు యనమల మంద సర్పంచ్ కార్తీక్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరి రెడ్డి పాల్గొన్నారు.

ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : త్రైత సిద్ధాంతం వారి శ్రీవిశ్వావసు నామ సంవత్సర త్రైతశకం 47 వ సంవత్సరం తెలుగు ఉగాది క్యాలెండర్ ను ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49. కొత్తపల్లి మిట్ట యూనియన్ బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్ తన సిబ్బందితో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ కొత్తపల్లి బ్రాంచ్ మేనేజర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామి దీన్ని రచించారన్నారు. ఈ కార్యక్రమం లో త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బంగారుపాళ్యం1 కమిటీ అధ్యక్షుడు, సభ్యులు డి బాలాజీ , రాంకుమార్ , ప్రశాంత్ , బాబు, సురేష్, శ్రీ వత్సవ్ పాల్గొన్నారు.

'మాతృత్వ వందన యోజన'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: మాతృత్వ వందన యోజనను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ అధికారులు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆదేశాల మేరకు జిల్లా డెమో మాస్ మీడియా అధికారి జయరాముడు కొంగారెడ్డిపల్లి లోని ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు మాతత్వ వందన యోజనపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్తలు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి చేపట్టనున్నారు. ఇందులో ముఖ్యంగా గర్భిణులకు పౌష్టికాహార నిమిత్తమై కేంద్ర ప్రభుత్వం ఆరువేల రూపాయలు పారితోషికం ఇస్తారని, మొదటి కాన్పును నమోదు చేసుకున్న వెంటనే రూ.3వేలు, కాన్పు సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జననీ సురక్ష యోజన కింద వెయ్యి, కాన్పు అయిన తర్వాత బిడ్డకు పూర్తి వ్యాధి నిరోధక టీకాలు వేసుకున్న తర్వాత రెండు వేలు రూపాయలు అందిస్తారన్నారు. రెండవ కాన్పుకు రూ.6 వేలు ఇస్తారని ఇప్పటివరకు ఈ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ నిర్వహిస్తోందని, ఏప్రిల్ ఒకటి నుంచి ఐసిడిఎస్ శాఖకు అప్పగించారన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిడిపిఓ సుప్రజకుమారి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ రాజేంద్రప్రసాద్, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

లిటిల్ రోజ్ లో ఘనంగా కార్నివాల్

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: లిటిల్ రోజ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో కార్నివాల్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంకల్ప కార్యక్రమం అత్యంత ఘనంగా ప్రారంభ మైనట్లు లిటిల్ రోజ్ కరెస్పాండెంట్ డాక్టర్ బి గోపాల కృష్ణ మూర్తి తెలిపారు. గుంటూరు జిల్లాకు చెందిన స్కిల్ హబ్ సీ ఈ ఓ యం. అజయ్ కుమార్ ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారన్నారు. ఇంగ్లీష్ ఫెస్ట్, అబాకస్, కలరింగ్, డ్రాయింగ్, జీకే, కరెంట్ అఫైర్స్ రోబోటిక్స్ మొదలైన వాటికి వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ముఖ్య అతిథి చేతులమీదుగా మెరిట్ సర్టిఫికెట్స్ తో పాటు మెడల్స్ ను అందింఆచరన్నారు. వీటితో పాటు ప్లానిటోరియం 3 డి షో, బౌన్స్ హౌస్, ట్రామ్పోలిన్ మరెన్నో ఫన్ గేమ్స్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు మైండ్ రిలీఫ్ ను కల్పించామని తెలిపారు. వివిధ పాఠశాలల విద్యార్థులతో పాటు వచ్చిన వారి తల్లి తండ్రులకు కూడా అనేక పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పుర ప్రముఖులు పాలొన్నారు.

ప్రణాళికలు రూపొందించాలి..

మహిళా సంఘాల సభ్యులతో అధికారులు

ప్రజాశక్తి-తవణంపల్లి: స్వయం సహాయ సంఘాల జీవనోపాధులు పెరిగే విధంగా క్షేత్రస్థాయిలో సాంకేతికపరంగా ప్రణాళికలు రూపొందించాలని సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఐరాల మండలం కాణిపాకం వివోను, మండల కేంద్రమైన తవణంపల్లిలోని వివోను పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం వచ్చే మార్గాలను సంఘ సభ్యులు ఎంచుకోవాలన్నారు. ఆర్థిక కార్యక్రమాల వ్యవహారంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. జియో ట్యాగింగ్ తప్పనిసరిగా పాటించాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సంఘ సభ్యులు జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడాల్సి ఉందన్నారు. ఇందుకు క్షేత్రస్థాయి నుంచి ప్రణాళికలు సిద్ధం కావాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి విధిగా సంఘాల కార్యక్రమాలన్నీ సాంకేతిక పరంగా కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు వెంకటేష్ రవికుమార్ సుబ్బారెడ్డి మధు ఇతర అధికారులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

న్యాయస్థాన భవన నిర్మాణానికి సహకరించండి

ప్రజాశక్తి-కుప్పం టౌన్ : కుప్పం పట్టణంలోని న్యాయస్థానం భవనాన్ని పునర్మించాలని భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు బి.ఆర్ అమర్నాథ్ తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి నారా భువనేశ్వరి కుప్పం పర్యటనలో భాగంగా 3 వ రోజు ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని న్యాయస్థానం శిథిలావస్థకు చేరిందని తెలియజేస్తూ, స్థానికంగా న్యాయస్థాన చరిత్రను, ప్రజలకు అందిస్తున్న సేవలను ఆమెకు సవివరంగా తెలిపారు. అలాంటి భవనాన్ని పునర్నిర్మించి, న్యాయస్థానానికి అధునాతన భవన సౌకర్యాన్ని కల్పించడానికి సహకరించాలని విన్న వించుకున్నారు.

జయభారతి సేవలు మరువలేనివి..

చిత్తూరు జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ సుధారాణి

జయభారతిని సత్కరిస్తున్న జిల్లా వైద్యాధికారిణి సుధారాణి

ప్రజాశక్తి- యాదమరి: జయ భారతి సేవలు మరువలేనివని చిత్తూరు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సుధారాణి ప్రశంసించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పబ్లిక్ హెల్త్ నర్సుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన జయ భారతి సేవలు మరువలేవని డాక్టర్ సుధారాణి అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో మహిళా ఆరోగ్య కార్యకర్తగా ఉద్యోగ బాధ్య తలు చేపట్టిన జయ భారతి అంచెలంచెలుగా ఎదిగి నేడు పబ్లిక్ హెల్త్ నర్స్‌గా ఉద్యోగ విరమణ చెందుతున్నారని ఈమె సేవలు మరువలేనిదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొన్నారు. జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసిక్ కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ మాట్లాడుతూ జయ భారతి తనతో పాటు తవణంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించారని విధుల పట్ల విధేయతగా ఉంటూ పనిచేసేవారని పేర్కొన్నా రు. యాదమరి వైద్యాధి కారిణి డాక్టర్ సురేఖ మాట్లాడుతూ తాను కొత్తగా విధుల్లో జయ భారతి పిహెచ్ఎన్‌గా ఉంటూ తనకు పలు కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని ఆమె సేవలు మరువ రానివన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 36 సంవత్సరాల పాటు విడుదల నిర్వహణ నేడు ఉద్యోగ విరమణ చెందుతున్న జయ భారతి వైద్య శాఖ సిబ్బంది శాలువతో సత్కరించి జ్ఞాపిక అందించారు. ఈ కార్యక్రమంలో జయభారతి కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ కార్పొరేటర్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల కేంద్ర మాజీ కార్పొరేటర్, టిడిపి సీనియర్ నాయ కులు వసంత్ కుమార్ పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ అల్లి ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. టిడిపి నాయకులతో కలిసి జీడీ నెల్లూరు బస్టాండ్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించి టిడిపి జిల్లా మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దేవపత్ని ధనుంజయ నాయుడు, కమ్మవారి వైభవం కమిటీ జీడి నెల్లూరు నియోజకవర్గ అధ్యక్షుడు దీపక్ చౌదరి, జీడి నెల్లూరు తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రసాద్ నాయుడు, సునీల్ నాయుడు, పైనేని మురళి నాయు డు, హరి చౌదరి, శివ ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షు లు కిరణ్ చౌదరి ఆధ్వర్యంలో బర్త్ డే కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంత రం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు స్వామిదాస్, జిల్లా ఎస్సీ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, రాంబాబు రెడ్డి, మాజీ సర్పంచ్ పుష్ప రాజ్, నాయకులు బుజ్జి, గోపి, ప్రకాష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొని వసంత్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

వసంతకుమార్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

వేలంలో రూ.3.88 లక్షల ఆదాయం

ప్రజాశక్తి -కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరం ఆదాయపు వనరుల వేలం పాటలో రూ.3.88 లక్షలు ఆదాయం వచ్చినట్లు మండల ఇన్‌చార్జి ఇవోపిఆర్‌డి నాగ రత్నమ్మ అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో వారపు సంత, దినసరి కూరగాయల మార్కెట్, బస్టాండు, జంతువధశాలలకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ మాట్లాడుతూ ప్రతి ఏడాది మార్చిలో పంచాయతీలోని ఆర్థిక వనరులకు బహిరంగ వేలం పాట నిర్వహించామని అందులో భాగంగా శుక్రవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన బహిరంగ వేలం పాటలో వారపు సంతకు రూ.2లక్షల 94 వేలు, దినసరి కూరగాయల మార్కెట్ వేలానికి రూ.32 వేలు, బస్టాండు రూ.31 వేల 500లు, జంతు వధశాలకు రూ.30 వేల 500లు వచ్చాయని పంచాయతీకి మొత్తం రూ. 3లక్షల 88 వేలు ఆదాయం వచ్చిందని వాటిని పంచాయతీ అభివృద్ధికి వెచ్చిస్తామని తెలిపారు. సర్పంచ్ ధనంజయవర్మ మాట్లా డుతూ వేలం పాటలో పంచాయతీ ఆదాయ వనరులను దక్కించుకున్న వారు పంచాయతీ నియమ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో పంచాయతీ నిబంధనల ప్రకారం రద్దు చేస్తామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సెల్వి, ఏఎస్ ఐ మునికృష్ణ, బిల్ కలెక్టర్ హరి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించాలి

ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి

ప్రజాశక్తి - రామకుప్పం: స్వయం సహకార సంఘ మహిళలు పారిశ్రామిక వేత్త లుగా ఎదగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మూడవ రోజు రామకుప్పం మండలంలోని కొంగనపల్లి, రాజుపేట గ్రామాల్లో మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. మహిళలు శక్తి వంచన లేకుండా గృహాల్లోని చిన్నచిన్న పారిశ్రామిక పనులు చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్టు మిషన్లు, అల్లికలు, చేనేత కార్యక్రమాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలతో రాష్ట్రం అంధకారమైందని, భవిష్యత్తు తరాలకు దిశా నిర్దేశం చంద్రబాబు అవుతారన్నారు. కుప్పం ప్రాంతానికి సాగు, నీటి అవసరాలను తీర్చేందుకు హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చే బాధ్యత చంద్రబాబుదే నన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఉచితంగా అందిస్తారన్నారు. ప్రజలకు రంజాన్, ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎస్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పీయస్ మునిరత్నం, టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, తదితరులు పాల్గొన్నారు.

కుప్పం రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తన మూడవరోజు కుప్పం పర్యటనలో ప్రజల నుండి వినతులను స్వీకరించడంతో ప్రారంభించారు. మూడవరోజు పర్యటనలో భాగంగా పీఇఎస్ వైద్య కళాశాల ఆవరణలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

పౌర హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు: తహశీల్దారు

ప్రజాశక్తి- యాదమరి:

పౌరహక్కులకు భంగం కలిగిస్తే ఏవ్యక్తులైనా చట్టపరమైన చర్యలు తప్పవని యాదమరి తహశీల్దారు పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం నర్రావూరు ఎస్సీ కాలనీ గ్రామంలో రెవెన్యూ ,పోలీసు, అభివృద్ధి శాఖల అధికారుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి రాజ్యాంగ వారి జీవన ప్రమాణాలకు భంగం వాటిల్లకుండా జీవించేందుకు పౌర హక్కులు కల్పించింది. గ్రామాల్లో కులమతాలు భేదాలు లేకుండా అందరూ సమానమే, అన్ని వర్గాల ప్రజలు అందరూ సోదర భావంతో మెలగాలని వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఎవరు, ఎవరిని కించపరచకుండా సత్ప్రవర్తనతో అందరూ నడుచుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీల గ్రామాల్లో భూముల దారి ఆక్రమణలు వారి కుటుంబాల జీవన ప్రమాణానికి ఆటంకం కల్పిస్తే అలాంటి వారి సంబంధించి మాకు వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. వారి జీవన ప్రమాణాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసు రెవెన్యూ శాఖల సమన్వయంతో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మానవ హక్కులకు భంగం, ఉద్దేశపూర్వకంగా దళిత గ్రామాల్లో వివిధ రకాల సమస్యలను సృష్టిస్తే సమస్యకు కారకులైన వ్యక్తులపై వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామంలోని వివిధ సమస్యలపై వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వేణు, ఆర్ఐ ప్రసాద్, ఎస్సీ నాయకులు మురుగేష్ పాల్గొన్నారు.

ఘనంగా సాగర్ రాజు పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : బిసిఎన్ విద్యాసంస్థల కార్యదర్శి సాగర్ రాజు జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందు కుప్పం ఇంజనీరింగ్ కళాశాల నందు బిసిఎన్ విద్యాసంస్థల అధ్యాపకులు, సిబ్బంది గజమాలతో ఆయన్ను సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ సంస్థల బోధన బోధనేతర సిబ్బంది నిత్యం చూపుతున్న అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సంగీత, సాహిత్య కార్యక్రమం సభికులను ఆకట్టుకుంది. అనంతరం పట్టణ పరిధిలోని బాలురు, బాలికల వసతి గృహాలకు నీటి శుద్ధి యంత్రాలను, నీటి మోటారును వితరణగా అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హరిప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని, 30 మంది రక్తదానాన్ని అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమములో బిసిఎన్ విద్యాసంస్థల ఛైర్మన్ బి.సి నాగరాజ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. భాస్కరన్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సుధారాణి, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విమల జోసెఫ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) PALAMANER O.S.NO.14 OF 2021

Between:
Smt. P.Divyasree and others. ...Plaintiffs.
And:
P.Krishnamurthy and others. ...Defendants.

NOTICE TO THE DEFENDANTS 4 TO 7

1. Smt. Mallika, W/o. Late P.Jayaramachandra, aged about 40 years, (defendant No.4)
2. Kum.Mrudula, D/o. Late P.Jayaramachandra, aged about 20 years, (defendant No.5)
3. Kum.Bhavya, D/o. Late P.Jayaramachandra, aged about 18 years, (defendant No.6)
4. Minor Nikhil Ramacharan, S/o. Late P. Jayaramachandra, aged about 16 years, (Defendant No.7)

Defendants 4 to 7 are added as L.RS. of the deceased 2nd defendant P.Jayaramachandra as per orders in I.A.No. 11/22, dt. 21.7.2023. 4th defendant Smt. Mallika is appointed as natural guardian for minor 7th defendant (Nikhil Ramacharan) as per orders in I.A.No.23/2023, dt.23.7.2023.

Please take notice that the above suit is filed against the defendants and the above matter is posted to 04.04.2025 for your appearance. Please be present in the said Court on the said date at about 10-30 A.M. either in person or through an advocate and to raise objections if any, failing which, the matter will be decided as exparte in your absence.

Date : -03-2025
Place : Palamaner.

N. NARAYANA REDDY, B.COM., B.L.,
SMT. K.MAHESWARI, B.A.,B.L.,
ADVOCATES,
PALAMANER. CHITTOOR DISTRICT.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD O.S. No.5323 of 2022

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer,
...Plaintiff
And
Sri.C.Mohan Babu,
...Defendant

To
Sri.C.Mohan Babu, S/o.Venkata Ramaiah, Aged about 54 Years, Occ: Business, R/o. H.No.17 183-1, Spstairs Subbareddy Layout, Gandhi Road, Madanapalle, Chittoor,A.P-517325

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 91,693-14ps wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 02-05-2025.

In case of your failure to attend before the Court on 02-05-2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా రాజమ్మ

ప్రజాశక్తి- విజయపురం : నగరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా విజయపురం మండలం మహారాజ పురానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకు డు, నియోజకవర్గ టీడీపీ రైతు విభాగం కన్వీనర్ డి సుబ్రహ్మణ్యంరాజు సతీమణి, మాజీ ఎంపీటీసీ రాజమ్మను నియమించారు. ఆయన టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీకి వీర విధేయుడు. ప్రతి పార్టీ కా కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు గాలి ముద్దుకృష్ణమ నాయుడికి సన్నిహితమైన వ్యక్తి. ఆయన రెండు మార్లు మండల టీడీపీ అధ్యక్షుడిగా పని చేశారు. దొరస్వామి రాజు ఎమ్మెల్యేగా కొనసాగినప్పుడు సామాజిక సమీకర ణలో ఎంపీపీ పదవిని త్యాగం చేశారు. సుబ్రహ్మణ్యంరాజు సోదరుడి కుమారుడు లోకేష్‌రాజు సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. ఆయన 2024 ఎన్నికల్లో తమదైన శైలిని ప్రదర్శించడం, పార్టీ విజయం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. 2017 టీడీ పీ ప్రభుత్వంలో కూడా మహారాజపురానికి చెందిన చిత్తూరు పార్లమెంటు టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు పేరును ఏఎంసీ ఛైర్మన్‌గా ధృవీకరించి పంపారు. కానీ నియామకం ముందే 2019 ఎన్నికలు వచ్చేసింది. తమను గుర్తించిన ఎమ్మెల్యే భానుప్రకాష్‌కు, చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి చిన్నబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఏఎంసీ ఛైర్మన్‌గా నియమితులైన రాజమ్మను మండల టీడీపీ నాయకులు బాలసుబ్రహ్మణ్యం రాజు, రమేష్ రాజు, బాబుయాదవ్, దశరథరాజు, కొండూరు దాము, వెంకటేసులుయాదవ్, బీజేపీ నాయకులు రాజశేఖర్‌రాజు తదితరులు పూలమాల వేసి అభినందించారు.

ఎస్ఆర్‌పురం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా జయంతి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎస్ఆర్ పురం మండల మార్కెటింగ్ ఛైర్‌పర్సన్‌గా ఎఎం పురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ గుండయ్య భార్య జయంతి ని నియమించినట్లు పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. జయంతి జన్మస్థలం తమిళనాడు రాష్ట్రమైన రాజకీయాల్లో భర్తకు చేదోడుగా ఉంటూ ప్రజాసేవలో గడిపింది. భర్త సర్పంచిగా ఉన్న కాలంలో పంచాయతీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి తాను చేసిన కృషి ఎంతో వుందన్నారు. తనకు ఎస్ఆర్ పురం మార్కెట్ చైర్మన్ గా అవకాశం రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే రాష్ట్ర విప్ డాక్టర్ థామస్ , ముఖ్యమంత్రికి అలాగే పార్టీలోని అందరు నాయకులకి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మార్కెటింగ్ అభివృద్ధికి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.